

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 17 ఫిబ్రవరి 2026 పేజీలు 8


# నల్గొండ కార్పొరేషన్ మేయర్ ఏకగ్రీవం






**ఏకగ్రీవంగా ఎన్నుకోవడం నగరాభివృద్ధికి మంచి సంకేతం**

**రూ. 700 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడతా**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు మేయర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం నగర అభివృద్ధికి మంచి సంకేతమని రాష్ట్ర రోడ్డు, భవనాలు సినిమాటోగ్రపి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ నగర మేయర్ కార్యాలయ సమావేశ మందిరంలో నగర మేయర్, డిప్యూటీ మేయర్ ,కార్పొరేట్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ నల్గొండ కార్పొరేషన్ పరిధిలోని 48 మంది కార్పొరేటర్లకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అధికారంలో ఉన్నంత కాలం కార్పొరేటర్లు ప్రజలకు అంకిత భావంతో సేవ చేయాలని మంత్రి సూచించారు. ఏ సమస్య వచ్చినా ముందుగా మేయర్‌దృష్టికి,అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం 5 వేల కోట్ల రూపాయల ఫ్రీ కరెంటు బిల్లు చెల్లించిందని, ఒక్కో కుటుంబానికి సుమారు 50 వేల రూపాయల వరకు కరెంటు బిల్లు భారం తగ్గించామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. గతంలో ఎంపీగా తనకు ఉన్న పరిచ యాలతో ఢిల్లీ నుంచి నిధులు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. 700 కోట్ల రూపాయలతో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి ఇప్పుడు మీ చేతుల్లో ఉందని కార్పొరేటర్లకు స్పష్టం చేశారు. మేయర్‌తోసమన్వయం చేసుకుని నల్గొండ నగర అభివృద్ధికి కలిసి పనిచే యాలని పిలుపునిచ్చారు. రాజకీయ విభేదాలు పక్కనపెట్టి అన్ని పార్టీల కార్పొరేటర్లు అభివృద్ధి కోసం ఏకమవ్వాలని సూచించారు. . మూడేళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉండి, పూర్తిగా అభివృద్ధిపై దృష్టి పెట్టా లని అన్నారు. తనకు పదవులు ముఖ్యమేమీ కావని, అభివృద్ధే ముఖ్యమని స్పష్టం చేశారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గెలిచిన ప్రతి ఒక్కరూ అభివృద్ధి కోసం కృషి చేయాలని, మూడేళ్లలో నల్గొండ కార్పొరేషన్ జాతీయ స్థాయి అవార్డు సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. నగరంలోశానిటేషన్ వ్యవస్థ సరిగా లేదని, వెంటనే మెరుగుపరచాలని అధికారులకు ఆదేశించారు.ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎంఐఎం ఎమ్మెల్సీ ఆఫన అలీ , నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ అమీర్, గ్రంథాల సంస్థ చైర్మన్ ఆఫీస్ ఖాన్ , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# నూతనంగా కొలువుదీరిన ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలి

## క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** పట్టణ,గ్రామీణ స్థానిక సంస్థలకు నూతనంగా పాలకవర్గం కొలువుతీరినందున ప్రజాప్రతినిధులను సమన్వయము చేసుకుంటూ క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు.జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను సవ్యంగా నిర్వహించిన అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు. హై కోర్ట్, ఎస్సీ,ఎస్టీ కమిషన్ , మానవ హక్కుల కమిషన్, లోకాయుక్తలలో పెండింగ్ లో ఉన్న కేసులను శాఖల వారీగా చదివి వాటికి వెంటనే కౌంటర్ ఫైల్ చేయాలని,కోర్టు కేసులను డిస్పోషల్ చేస్తే వెంటనే కలెక్టర్ కార్యాలయంలో సమాచారం సమర్పించాల్సిందిగా ఆదేశించారు.డి ఆర్ డి ఓ, మెప్మా పి డి అలాగే ఎల్ డి ఎం లు సమన్వయంతోఇందిరా మహిళా శక్తి లో భాగంగా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేలా మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని చెప్పారు. మార్చి 31 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చూసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో ఉన్న డబుల్ (మిగతావార్త 2వ పేజీలో)

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించాలి: కలెక్టర్ హనుమంతరావు

**మోటకొండూర్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని హనుమంతరావు తెలిపారు. ప్రజలకు సమయానికి చికిత్స,అవసరమైన మందులు అందేలాచర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సోమవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మండల పరిధిలోని మాటూరు గ్రామంలోని పల్లె దవాఖానను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ప్రతి రోజు ఓపీకి ఎంతమంది రోగులు వస్తున్నారనే అంశంపై ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది హాజరు పరిస్థితిని పరిశీలిస్తూ హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు.తనిఖీ సమయంలో మాటూరు పల్లె దవాఖానలో అనధికారికంగా విధులకు



గైర్హాజరైన ఎం.పి.హెచ్.ఏ విజయరాణికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసు (మిగతావార్త 2వ పేజీలో)

# చెరువులు, కుంటలు ఆక్రమణలను గుర్తించి నివేదిక సమర్పించాలి



**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.**

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః** అన్ని మున్సి పాలిటీలు, జిల్లా కేంద్రంతో సహా చెరువులు, కుంటల్లో ఆక్రమణలను గుర్తించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలోజిల్లాలోని చెరువులు, కుంటలలో ఆక్రమణలు ,కలుషిత వ్యర్థాలపై ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో సంయుక్త సమీక్ష నిర్వహించారు. ముందుగా అందరు మున్సిపల్ కమిషనర్లు అలాగే ఇరిగేషన్ అధికారులు వారి వారి పరిధిలోని ప్రభుత్వ చెరువులు, కుంటల్లో ఏమైనా ఆక్రమణలు ఉన్నట్లయితే గుర్తించి ప్రాధాన్యత క్రమంలో వారం రోజుల్లో నివేదిక పంపించాలని ఆదేశించారు. అలాగే ఆయా చెరువులు, కుంటలలో నీరు కలుషితం కాకుండాచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భవిష్యత్తులో చెరు వులు, కుంటలు ఆక్రమణలకు గురి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ , నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,దేవరకొండ రమణారెడ్డి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి నాగార్జున, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మూడు రోజుల అనంతరం ఉత్కంఠకు తెర

**చర్చోప చర్చల అనంతరం కుసుమను వరించిన చైర్ పర్సన్ పదవి**
**రెండు సంవత్సరాలు ఒకరు, మూడు సంవత్సరాలు ఒకరు పదవుల పంపకం**



**కోదాడ, మేజర్ న్యూస్‌:** మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిని ప్రకటించకుండానే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు వ్యూహాత్మకంగా ఎన్నికల బరిలోకి దిగారు. చైర్మన్ పదవి కోసం నలుగురు పోటీ పడుతూ ఉండటంతో ఎవరు పేరును ఎక్కడ లీక్ కాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ఎన్నికల్లో అధిక సీట్లు గెలిచే విధంగా పక్కా ప్రణాళికతో ముందుకుపోయి విజయం సాధించిన మంత్రి, ఎమ్మెల్యే గెలిచిన కౌన్సిలర్ల అందరినీ కౌంటింగ్ అనంతరం సూర్యాపేట నుండి హైదరాబాదులోని ఒ రిస్టార్ కు తరలించారు. రెండు రోజులపాటు కౌన్సిలర్లతో విడివిడిగా చర్చలు జరిపి అభిప్రాయాలు తీసుకున్న మంత్రి,ఎమ్మెల్యే చివరకు ఆదివారం రాత్రి జరిగిన చర్చల్లో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ పదవులను రెండు సంవత్సరాలు ఒకరికి, మూడు సంవత్సరాలు ఒకరికి ఉండేలా ప్రతిపాదన చేశారు. అందులో భాగంగా ముందుగా రెండు సంవత్సరాలు ఎర్నేని కుసుమా బాబు చైర్పర్సన్ గా, మల్లీశ్వర్ రెడ్డిని వైస్ చైర్ పర్సన్ గా, ఆ తర్వాత మూడు సంవత్సరాలు పార సత్యవతి సీతయ్యను చైర్పర్సన్ గా, గుండపనేని పద్మ నాగేశ్వరరావును వైస్ చైర్ పర్సన్ గా ప్రకటించారు. ఈ ప్రతిపాదనకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పారా సీతయ్య తీవ్ర అభ్యంతరం చెప్పినట్లు తెలుస్తుంది. సీతయ్యకు మంత్రి,ఎమ్మెల్యే మత చెప్పినట్లు సమాచారం. దీంతో సోమవారం జరిగిన చైర్పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక ప్రమాణ స్వీకారం ప్రశాంతంగా, ఏకగ్రీవంగా జరిగింది. ప్రమాణ స్వీకారోత్స వానికి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లతోపాటు బారాస స్వతంత్ర కౌన్సిలర్లు అందరూ హాజ రయ్యారు. వారందరినీ ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించి అభినందించారు.

# దళితులను రక్షించేందుకు జాతీయ ఎస్సీ కమిషన్ కృషి చేస్తుంది

**జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచంద్ర రావు**
**కర్ల రాజేష్ హత్య కేసుపై పోలీస్ అధికారులపై జాతీయ ఎస్సీ కమిషన్ ఆగ్రహం**

### పది రోజుల్లో రీ పోస్టుమార్టం నివేదిక ఇవ్వాలని ఆదేశాలు



**కోదాడ, మేజర్ న్యూస్‌:** దళితులను రక్షించేందుకు జాతీయ ఎస్సీ కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచంద్ర రావు స్పష్టం చేశారు. సోమవారం కోదాడ పట్టణంలో ఇటీవల పోలీసు లాక్‌ఆఫ్‌డెత్ కు గురైన కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేష్ తల్లి లలితమ్మతో రాజేష్ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నుండి మంజూరైన పెన్షన్ పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అడిషనల్ డీజీ చౌహాన్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సమక్షంలో రాజేష్ తల్లి లలితమ్మకు అందజేశారు.అనంతరం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమీషన్ సభ్యులు మాట్లాడుతూ, కర్ల రాజేష్ కేసు పత్రికల్లో చూసి జాతీయ ఎస్సీ కమిషన్ సుమోటో కింద కేసు నమోదు చేసిందన్నారు. కమిషన్ కేసులో ప్రవేశించిన అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, రాజేష్ మృతి పై నేటి వరకు చార్జీ సీటు ఎందుకు వేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు చార్జిషీట్ కు సమయం కోరారని కాగా కమిషన్ చార్జిషీటు వెంటనే దాఖలు చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. కేసులో బాధ్యులైన సిఐపై చర్య తీసుకోవడమే కాక, ఎస్సైపై వెంటనే చర్యలు తీసుకోవాలని అడిషనల్ డీజీ, జిల్లా ఎస్పీలని ఆదేశించారు. పది రోజుల్లో రీ పోస్టుమార్టం చేసి నివేదికను అందించాలని ఆదేశించారు.1989 జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సెక్షన్ 4 ప్రకారం కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు జవాబు ఇవ్వకపోతే నిర్లక్ష్యపు యాక్ట్ ప్రకారం సస్పెన్షన్ తో పాటు ఆరు నెలలు జైలు ఉంటుందని హెచ్చరించారు. రాజేష్ తల్లికి పెన్షన్ మంజూరు చేయడం జరిగిందని, మూడు రోజుల్లో ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేదా ఉన్న స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, మూడు ఎకరాల భూమి ఇచ్చేందుకు కలెక్టర్ అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అడిషనల్ డిజి డిఎస్ చౌహాన్, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ, ఆర్డీవో సూర్యనారాయణ, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం



**మునగాల, మేజర్ న్యూస్‌:** మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో 48వ వార్షికోత్స సందర్భంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహో త్సవాన్ని ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందమ్మ సమేతంగా జగద్గురు వీరబ్రహ్మేంద్ర స్వామి ఎదుర్కోళ్ల ఏర్పాటు చేశారు. అనంతరం నిర్వహించిన కళ్యాణం లో గ్రామానికి చెందిన సాయిగాయత్రి కరస్పాండెంట్ అరవపల్లి శంకర్ దంపతులు పీటలపై కూర్చోగా పురోహితులు బాణాల లక్షణాచారి కళ్యాణాన్ని వేద మంత్రోచ్చారణ నడుమ నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండుగ గా తిలకరించారు, సోమవారం దేవాలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం రాత్రి పురవీధుల్లో స్వామివారిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమం లో దేవాలయ అధ్యక్షుడు ఇనుగుర్తి వీరాచారి, దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన విద్యార్థి ఆకాష్ కుటుంబానికి న్యాయం చేయాలి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్‌:** చనిపోయిన విద్యార్థి ఆకాష్ కుటుంబానికి న్యాయం చేయాలని భువనగిరి ఏరియా హాస్పిటల్ వద్ద మెయిన్ రోడ్డు పై అఖిల పక్షం నాయకులు ధర్నా చేశారు ఈసందర్భంగా విద్యార్థి సంఘం నాయకులకు పోలీసులకు ఘర్షణ వాతావరణం నెలకొన్నది. ప్రభుత్వం నుంచి రెండు కోట్ల ఎక్స్రేషియా, విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, డబల్ బెడ్ రూమ్ ఇల్లు, విద్యార్థి ఆకాష్ మృతికి కారకులైన అధికారులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో పాల్గొన్నవారు చనిపోయిన విద్యార్థి ఆకాష్ కుటుంబ సభ్యులు,నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏవి కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్, చిట్యాల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, అజయ్,అంజూత్, అశోక్,బండారి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా కొలువుదీరిన ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

బెడ్ రూమ్ ఇండ్లను హౌసింగ్ శాఖకు అప్పగించి వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు.ఈ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూశాఖకు 33 జిల్లాఅధికారులకు 49, మొత్తం 82 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులన్నింటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచవద్దని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ంవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, ,జిల్లా అధికారులు, సిబ్బంది ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం

(మొదటిపేజీ తరువాయి)

పత్రికి వచ్చిన సోమయ్య అనే వృద్ధుడితో కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి ఆయన సమస్య లను తెలుసుకున్నారు. తన భార్యకు జ్వరం వచ్చిందని సోమయ్య తెలియజేయడంతో, సిబ్బంది వెంటనే వారి ఇంటికి వెళ్లి అవసంమైన మందులు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై రోగుల అభిప్రాయాలను అడిగి తెలుసుకు న్నారు. అవసరమైన మందులు సమృద్ధిగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని విచా రించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు నాణ్యమైన వైద్యం అందిం చాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం మాటూరు గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులతో మాట్లాడి ఇప్పటివరకు నిర్మించిన ఇండ్లకు బిల్లులు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డులు లేవని లబ్ధిదారులు తెలియజేయడంతో వెంటనే పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేసి జాబ్ కార్డులు జారీ చేయాలని ఆదేశించారు.గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేస్తే రెండో విడత ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలో సంబంధిత వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త పాలకవర్గానికి అభినందనల వెల్లువ.



కోదాడ, మేజర్ న్యూస్‌: కోదాడ మున్సిపాలిటీ మూడవ పాలకవర్గంగా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన నూతన పలకవర్గాన్ని అధికారులు పలు పార్టీల నాయకులు అభినందనలతో ముంచెత్తారు. చైర్పర్సన్ ఎర్నేని కుసుమ, వైస్ చైర్ పర్సన్ మల్లీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి వంగవీటి రామారావు ల తో పాటు పలువురు నాయకులు సన్మానించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తరలి వచ్చారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఇండిపెండెంట్ కౌన్సిలర్లు గ్రూప్ ఫోటో దిగారు. చైర్ పర్సన్ కో పదవి కోసం పోటీపడ్డ గుండెపు నేని పద్మ అప్పటికే అక్కడి నుండి వెళ్లిపోయారు. బారాస కౌన్సిలర్లు కూడా ఫోటో దిగేందుకు రాకుండా వెళ్ళిపోయారు.

## వార్డు సభ్యులు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**కట్టంగూర్, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ప్రభుత్వం అందించే శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వార్డు సభ్యులకు శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామ పరిపాలన, అభివృద్ధిలో వార్డు సభ్యులు కీలకపాత్ర పోషిస్తారని శిక్షణ తరగతులలో అందుకు సంబంధించిన విషయాలను తెలుసుకొని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి స్వరూప రాణి, పర్యవేక్షకులు చలపతి, టిఓటి లు వెంకన్న, మల్లేష్ ,నరసింహస్వామి , సైదులు ఉన్నారు.

## గుట్ట, ఆలేరు మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**యాదగిరిగుట్ట , ఆలేరు లో మున్సిపల్ ఛైర్మన్ పీఠం పై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లో చైర్ పర్సన్ గా గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ఎన్నికయ్యారు. వైస్ చైర్ పర్సన్ గా బరిగే రమ్య రామచందర్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వీరి యొక్క ఎన్నిక తర్వాత ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారి పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు..ఈ శుభ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుండి వైకుంఠ ధ్వారం వరకు ర్యాలీ నిర్వహించారు. కలర్స్ పూసుకుని స్వీట్స్ పంచుకొని ముదిరాజ్ ఉత్సవాలలో మునిగిపోయారు.

## శివుడికి పంచామృతాభిషేకాలు



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:**నార్కట్ పల్లి మండలం చిన్నారాయణ పురం గ్రామ సమీపంలో స్వయంగా మూడు గుండ్ల మధ్యలో వెలిసిన భక్తుల కోరిన కోరికలు మేరకు శ్రీశ్రీశ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కొరకు మహాశివరాత్రి శుభ సందర్భంగా స్వామివారికి దేవాలయ ప్రధాన పూజారి సైదాచార్యులు పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజ కార్యక్రమం,నిర్వహించారు. అనంతరం భక్తులు మర్రి లింగస్వామి 2000 లీటర్ల నీళ్లు డ్రమ్ము ఇవ్వడం జరిగింది. రవి భక్తులు దేవాలయానికి నాలుగు లైట్లు. జీనుకల ఆనందు యాదవ్ ధర్మపత్ని యశోద దేవాలయానికి 10000 రూపాయలు విరాళంగా ఇచ్చారు. దేవస్థాన తరపు న ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి శాలువగా కి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వేముల సత్తయ్య. సిగ విష్ణు. మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓరియంటేషన్ శిక్షణకు హాజరు కాని వార్డు సభ్యులకు నోటీసులు జారీ

**మునుగోడు,మేజర్ న్యూస్:**ఓరియంటేషన్ శిక్షణకు హాజరు కాని వార్డు సభ్యులకు నోటీ సులు జారీ చేసినట్లు మునుగోడు ఎంపిడిఓ గంగుల యుగంధర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మునుగోడు మండల పరిధిలోని గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యుల సామర్థ్య వృద్ధి, విధుల నిర్వహణలో చట్టపరమైన అవగాహ న కల్పించుటకుగాను ఈ నెల 16 నుంచి 20 తేదీ వరకు 5 రోజుల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని కమిషనర్ పంచాయతీరాజ్ శాఖ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నిర్వహించ`బడుతున్నదనీ తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమానికి ఆయా గ్రామాల వార్డు సభ్యు లు హాజరు కాలేదని హాజరు పట్టిక ద్వారా తెలియ వచ్చిందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధులుగా విధులు సమర్ధవంతంగా నిర్వర్తించుటకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు అత్యంత కీలకమన్నారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం ప్రత్యేకంగా సభ్యుల విధులు, బాధ్యత`లు మరియు ప్రభుత్వం మారదర్శకాలు అనుసరించుటకు సంబంధించి విధానాలు గ్రామ ప్రజాప్రతినిధులు ప్రభుత్వం నిర్వహించే సమావేశాలు శిక్షణ కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉన్నదన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించిన పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకొనుటకు అధికారం కలదన్నారు. శిక్షణ కార్యక్రమానికి హాజరు కాకపోవడం వల్ల కారణాలను నోటీస్ అందిన ఏడు రోజుల లోపు లిఖితపూర్వకంగా కార్యాలయానికి సమర్పించాలని కోరారు. తక్షణమే శిక్షణకు హాజరుకావాలని తెలిపారు.లేని యెడల హాజరు కాని వారిపై చట్టపరమైన, శాఖపరమైన చర్యలు తీసుకొనుటకు జిల్లా కలెక్టర్ కి రిపోర్ట్ చేయబడునని పేర్కొన్నారు.

## నర్సాపురం ఆడపడుచు ఆలేరు మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నిక



**రాజపేట, మేజర్ న్యూస్:** మండలంలోని నర్సాపురం గ్రామానికి చెందిన ఎమ్మ బీరప్ప లక్ష్మిల పెద్ద కూతురు బీజని బాలమణి భాస్కర్ ఆలేరు మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నిక కావడం విశేషంగా నిలిచింది. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి ప్రజల ఆశీస్సులతో అత్యున్నత స్థానానికి చేరుకోవడం ప్రాంతంలో చర్చనీ యాంశంగా మారింది.ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆమె, కష్టపడి పనిచేసి ప్రజల నమ్మకాన్ని సంపాదించారు. మహిళా సాధికార తకు ఇది ఒక ప్రేరణాత్మక ఉదాహరణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకారంతో ఆలేరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని,ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అభివృద్ధి, పారదర్శక పాలన నా లక్ష్యం అని తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆమె విజయాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## నేటి నుంచి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో సర్పంచ్ లకు శిక్షణ



**మునుగోడు,మేజర్ న్యూస్:** పంచాయతీరాజ్ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈనెల 17 నుంచి 21 వరకు 5 రోజులు మునుగోడు మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ లకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో శిక్షణ ఉంటుందని మునుగోడు ఎంపీడీవో గంగుల యుగంధర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు ఉంటుంద న్నారు. శిక్షణ సమ యం లో అందరికీ భోజన వసతి మరియు రాత్రి ఉండడాని కి కూడా సదు పాయం కల్పించబడిందన్నారు. శిక్షణ కార్యక్రమానికి అందరూ సర్పంచులు సకాలంలో హాజరై శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బిషప్ సి. హెచ్. జయరాజు ఇక సెలవు - బిషప్ దుర్గం ప్రభాకర్



నార్కట్ పల్లి, మేజర్ న్యూస్: నార్కట్ పల్లి మండల కేంద్రంలో సి. ఎఫ్. జి. చర్చ్ వ్యవస్థాపకులు గొప్ప దైవజనులు సీనియర్ పాస్టర్ బిషప్ సి. హెచ్. జయరాజు ( 62) గత కొంతకాలంగా ఆనారోగ్యం తో బసవతారక హాస్పిటల్ హైదరాబాద్ చికిత్స పొందుతూ నిన్న మధ్యాహ్నం మృతి చెందిన విషయం ఉమ్మడి నల్గొండ జిల్లాను కలిసివేసిందని వారి ప్రార్ధివ దేహానికి పూల మాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్, చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ సూర్యాపేట వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వారికి భార్య రెచల్ ఇద్దరు కుమార్తెలు వున్నారని వేల మంది ఆత్మీయ బిడ్డలను సంపాదించారాని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ పాస్టర్ చింత మనిషే, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ క్రైస్తవ నాయకులు పోకల అశోక్, సీనియర్ నాయకులు మర్రి రాజు, నకిరేకల్ నియోజకవర్గ పెలోషిప్ పాస్టర్స్ అధ్యక్షులు రెవ. వేముల హనోక్, బిషప్ వై. సమర్పణ కుమార్ జాన్సీ రాణి ,తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు బాకీ పరంజ్యోతి,చింత సుధాకర్,పాస్టర్ రావుల అబ్రామ్, పాస్టర్ ఏసురత్నం,పాస్టర్ జిల్లా సంసన్ పాస్టర్ జీవప్రకాష్ బల్లెం, పాస్టర్ నామ మోజెష్, కత్తుల యెహోవా దాసు తదితరులు పాల్గొన్నారు.

## 23న సంత్ సేవలాల్ జయంతిని విజయవంతం చేయాలి



మిర్యాలగూడ, మేజర్ న్యూస్: గిరిజనుల ఆరాధ్య దైవంశ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఈనెల 23నమిర్యాలగూడలో ఘనంగా జరుపుకోవాలని ఎంఎల్సీ కేతవత్ శంకర్ నాయక్ అన్నారు.సోమవారం మిర్యాల గూడలోని బంజారా భవన్ లో జరిగిన గిరిజన ప్రజాప్రతినిధులు నాయకులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంత్ సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గంలో బంజారా సోదరులు నడవాలని కోరారు తండా నుండి గిరిజన వాడల నుండి పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు పార్టీలకతీతంగా జరగనున్న సేవలాల్ జయంతి ఉత్సవాలను వినూత్న రీతిలో చేసి సేవాలాల్ గొప్పతనాన్ని ప్రజలలోకి తీసుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమ విజయవంతనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అధికారికంగా జరిగే కార్యక్రమానికి వివిధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్,నాగునాయక్ రవితేజనాయక్, మానియా నాయక్, హాతిరాంనాయక్, సర్పంచులు శంకర్ నాయక్, రవినాయక్ ఉద్యోగ సంఘ నాయకులు మాలోత్ దశరథ నాయక్,ధర్మానాయక్, తిరుపతి నాయక్, కృష్ణ కాంత్ నాయక్, సైదులు నాయక్, మక్లా నాయక్, భీమ్లా నాయక్, జనార్దన్ నాయక్, బాబు నాయక్ శ్రీను నాయక్ రవీందర్ నాయక్,శ్రీహరి నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో మైనారిటీ లకు తీవ్ర అన్యాయం

**వైస్ చైర్మన్ ఇవ్వకపోవడంపై తీవ్ర అసంతృప్తి**

**జామియతే ఉలేమా రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ఎహ్సానూద్దీన్**



మిర్యాలగూడ, మేజర్ న్యూస్:మిర్యాలగూడ మున్సిపాలిటీలో మైనారిటీలకు జరిగిన తీవ్ర మైన అన్యాయం రాజకీయ, సామాజిక వర్గాలలో తీవ్ర ఆందోళనను కలిగిస్తోంది. జిల్లాలోని మిర్యాలగూ డ మున్సిపల్ ఎన్నికలలో మొత్తం 48 వార్డులలో కాంగ్రెస్ పార్టీ తరపున 8 మంది మైనారిటీ అభ్య ర్థులకు బీ--ఫారమ్‌లు జారీ చేయగా, వారిలో 7 గురు ఘనవిజయం సాధించారు.ఇంత స్పష్టమైన ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పదవిని ఏ ఒక్క మైనారిటీ కౌన్సిలర్ కు ఇవ్వకపో వడం మైనారిటీలలో తీరని అసంతృప్తిని కలిగించింది. ఇది మైనార్టీలకు జరిగిన బహిరంగ అన్యాయం, హామీల ఉల్లంఘనగా తీవ్ర విమర్శలకు దారితీసింది. సోమవారం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు జరిగాయ.ఎన్నికలకు ముందు రాష్ట్ర స్థాయి జమీయత్ ఉలేమా నేతలు, మైనారిటీల కుఉన్నటువంటి సంఖ్యాబలం, రాజకీయ విశ్వాసాన్ని దృష్టి లో ఉంచుకుని వైస్ చైర్మన్ పదవిని మైనారిటీ కౌన్సిలర్‌కు ఇవ్వాలని అధికార పార్టీ నేతలకు విన్నవించినట్లు తెలిపారు.2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ అభ్యర్థికి అందజేసిన వ్రాత పూ ర్వక వినతిపత్రంలో, అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీల కు గౌరవ ప్రద ప్రాతినిధ్యం కల్పిస్తామని, అందులో మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి ఉంటుం దని స్పష్టంగా పేర్కొనబడిందని ముస్లింలు గుర్తు చేశారు.మున్సిపల్ ఎని ్నకల అనంతరం జమీయత్ ఉలేమా బాధ్యులు జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నేతలతో సమావేశమై ఈ డిమాండ్‌ను మళ్లీ పునరుద్ఘాటించారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి మిర్యాలగూడ మున్సిపాలిటీలో వైస్ చైర్మన్ పదవిని తప్పనిసరిగా మైనారిటీ కౌన్సిలర్‌కు ఇవ్వాలని స్పష్టమైన సూచనలు చేసినట్లు తెలిపారు.అయితే అన్ని సూచనలు, వాగ్దానాలను పూర్తిగా విస్మరించి, వైస్ చైర్మన్ పదవికి మైనారిటీ కౌన్సిలర్‌ను ఎంపిక చేయకపోవడం పట్ల మైనారిటీ వర్గాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయన్నారు. రాజకీయ హామీల ఉల్లంఘనేకాకుండా, మైనారిటీలసమూహఅవమానంగా అభివర్ణించారు. మిర్యాలగూడలో మైనారిటీలు కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసం ఉంచారని, కానీ దానికి ప్రతిఫలంగా నిర్లక్ష్యం ఎదురవుతోందన్నారు.అన్యాయానికి తక్షణ పరిష్కారం లభించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యవహారాన్ని వెంటనే పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూడటం, అధికారంలోకి వచ్చిన తర్వాత పక్కన పెట్టడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. మైనారిటీల న్యాయ మై న డిమాండ్లను నిర్లక్ష్యం చేస్తే, ఈ విషయం మిర్యాలగూడకే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ ప్రభావాలు చూపుతుందని హెచ్చరించారు. పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని గంభీరంగా పునఃపరిశీలించాలని, లేకపోతే రానున్న ఎన్నికల్లో దాని ఫలితాలు తప్పక కనిపిస్తాయని స్పష్టం చేశారు.

# కొలువు తీరిన చౌటుప్పల్ పురపాలక నూతన పాలకవర్గం

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం

**చౌటుప్పల్,మేజర్ న్యూస్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం సోమవారం కొలువు తీరింది. మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో నూతన పాలకవర్గ సభ్యులు అత్యంత ఉత్సాహంగా ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన తొమ్మిదవ వార్డు సభ్యురాలు మొగుదాల పావని చైర్మన్ గా, 11వ వార్డు సభ్యుడు గోశిక వినయ్ కుమార్ వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు పలువురు ఎన్నికైన కౌన్సిలర్ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో మొగుదాల పావని (చైర్మన్) కాంగ్రెస్, గోషిక వినయ్ కుమార్ (వైస్ చైర్మన్) కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన కోసనం రాకేష్ రెడ్డి, కాసర్ల మంజుల, ఉడుగు జ్యోతి, చింతల ఉమామహేశ్వరి, దేప రమ్య, పిల్లలమర్రి మధుసూదన్, పాక చిరంజీవి, బర్రి గాలయ్య, పల్లె లావణ్య, హన్ మహమ్మద్, సిపిఐ (ఎం) పార్టీ నుంచి ఎన్నికైన బత్తుల జయమ్మ ఉన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ప్రెసిడింగ్ అధికారి శేఖర్ రెడ్డి కలిసి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసి, సభ్యులతో రాజ్యాంగబద్ధంగా ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్వో డి అంజయ్య, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

### వైస్ చైర్మన్ గా గౌని ప్రమాణ స్వీకారం





హాలియా, మేజర్ న్యూస్: నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది, మున్సిపల్ చైర్మన్ గా ఏడవ వార్డు కౌన్సిలర్ చింతల చంద్రారెడ్డి, ఒకటో వార్డు కౌన్సిలర్ గౌని రాజా రమేష్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఆరో వార్డు కౌన్సిలర్ బొంగరాల యేసు రాజు చైర్మన్ చింతల చంద్రారెడ్డిని ప్రతిపాదించగా 9వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు ఆమోదించారు, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ 11వ వార్డు కౌన్సిలర్ దీపావత్తు ప్రసాద్ కుమార్ ప్రతిపాదించగా రెండో వార్డ్ కౌన్సిలర్ నకిరెకంటి అన్నపూర్ణ సైదులు ఆమోదించారు, వెంటనే నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు కౌన్సిలర్స్ గా నాలుగో వార్డ్ కౌన్సిలర్ కడమంచి ప్రమీల, ఐదో వార్డ్ కౌన్సిలర్ చిట్టిపోలు శ్రీదేవి, 8వ వార్డు కౌన్సిలర్ గోహర్ జబీనా,పదో వార్డు కౌన్సిలర్ పిల్లి చంద్రకళ,12 వ వార్డు కౌన్సిలర్ ఎడవెల్లి మేరీ, ఎన్నికల అధికారి శేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చే యించగా, మూడో వార్డు కౌన్సిలర్ వెంకటరెడ్డి గైర్హాజర్ అయినారు.

## విహార యాత్రతో విజ్ఞానం



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** విహారయాత్రతో విజ్ఞానం పెరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట రామ నర్సమ్మ అన్నారు. వెంపటి ప్రాథమిక పాఠశాల విద్యార్థులను విహారయాత్ర నిమిత్తం హైదరాబాదుకు తీసుక వెళ్లిన సందర్భంలో మాట్లాడినారు.హైదరాబాద్ లోని చారిత్రక,సాంస్కృతిక ప్రదేశాలైన సాలార్జంగ్ మ్యూజియం, నెహ్రూ జూలాజికల్ పార్క్(జూపార్క్),శిల్పారామం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం, ట్యాంక్ బండ్, అంబేద్కర్ విగ్రహం, మహాత్మా గాంధీ టెంపుల్ వంటి ప్రదేశాలను సందర్శించడం జరిగింది. ఈ విహారయాత్రతో విద్యార్థులకు వినోదంతో పాటు పుస్తకాల్లో పొందుపరిచిన చారిత్రక ప్రదేశాలను సందర్శించడం ద్వారా విజ్ఞానాన్ని పొందడం జరిగింది. ఇలాంటి అనుభూతి కలగడం ద్వారా విద్యార్థులు ఆనందంతో పాటు సంతోషాన్ని వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మల్లెపాక రవీందర్,గట్టుమాధవి,బండారు భవాని, జీడిఅనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రశీ, మాలోత్ కృష్ణ,గుండ్ల ఆంజనేయులు, రామణబోయిన మౌనిక, అబ్బగాని మంజుల, శిలోజు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీలో పాల్గొన్న బిజెపి కౌన్సిలర్లు



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** సోమవారం రోజు యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ తరఫున ఎన్నికైనటువంటి ఒకటో వార్డు కౌన్సిలర్ బోదరాధ ఆరో వార్డు కౌన్సిలర్ కర్రె మాధవి లను పట్టణ కార్యాలయంలో కార్యకర్తలు నాయకులు ఘనంగా సన్మానించిన అనంతరం ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మున్సిపల్ ఆఫీస్ కి చేరుకోవడం జరిగింది. మున్సిపల్ ఆఫీస్ నందు ప్రమాణ స్వీకారం అనంతరం అనైతికంగా గెలిచినటువంటి కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్ కావడం అ ప్రజాస్వామికంగా భావించి చైర్మన్ ఎన్నికను బహిష్కరించి వాకౌట్ చేయడం జరిగింది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రజల హక్కని అట్టి హక్కు ని కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కై పదవ వార్డును ఏకగ్రీవం చేయడం జరిగింది. ఇది కచ్చితంగా ప్రజాస్వామ్య కూని అని ఆరో వార్డు సభ్యురాలు కర్రె మాధవి , 1 వ వార్డు అభ్యర్థి బోద రాధ ఆరోపించడం జరిగింది. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కేవలం వార్డుల వరకే పరిమితం కాకుండా యాదగిరిగుట్ట ప్రజలందరికీ అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎన్నికైనటువంటి వార్డు సభ్యులు తెలియజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య స్టేట్ కౌన్సిల్ నంబర్ రచ్చ శ్రీనివాస్ మండల అధ్యక్షులు గుంటిపల్లి మహేశ్వరి సత్యం, పట్టణ మాజీ అధ్యక్షులు శ్యామ్ , ప్రధాన కార్యదర్శులు జెల్ల భాను చందర్, మందోజు నరేష్, సీనియర్ తాళ్ల భాస్కర్ రెడ్డి, లెంకల పల్లి శ్రీనివాస్, రంగ సత్యం , రంగ రేఖ, వీరేష్, కార్యదర్శులు. దొమ్మట ప్రభాకర్, సురేష్, ఆవుల సత్యనారాయణ, ఆలేటి కర్ణ, మండల ప్రధాన కార్యదర్శి జి ప్రసాద్, బండి మహేష్, మీరా శంకర్, కుమార్, సాయి, వినోద్ , బుచ్చి బాబు పాల్గొన్నారు.

## భూదాన్ పోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గా తడక వెంకటేశ్వర్లు

### వైస్ చైర్ పర్సన్ గా కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ నూతన పాలకమండలి సభ్యులు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు.కాగా ముందుగా 13 వార్డులకు సంబంధించిన కౌన్సిలర్లు శ్రీరామ్ మంజుల లింగస్వామి, కొండమడుగు ఎల్ల స్వామి, రావుల జంగయ్య, పెద్దల చక్రపాణి, బాత్క లింగస్వామి, కర్నాటి వరలక్ష్మి నరసింహ, రాపోలు కావ్య వేణు, దేవరాయకుమార్,జనుకుల లావణ్య యాదగిరి, కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్,కుడికాల అఖిల బలరాం, తడక వెంకటేశ్వర్లు ,సూరపల్లి రాధిక రమేష్ లను డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ గా తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ లను ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా వారు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి , మున్సిపల్ మేనేజర్ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ ఓరియంటేషన్ శిక్షణ ను వార్డు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి



**మాడ్గులపల్లి, మేజర్ న్యూస్:**నల్లగొండ జిల్లా పంచాయతీ అధికారి ఆదేశము ప్రకారము మండలంలో నూతనముగా ఎన్నిక కాబడిన వార్డ్ మెంబర్ల కు ఈ నెల 16 నుండి 23వరకు మొదటి బ్యాచ్ జనరల్ ఓరియంటేషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మాడ్గులపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వంశీధర్ అన్నారు. ఫిబ్రవరి 16నుంచి 20 వరకు మొదటి బ్యాచ్ లో బొమ్మకల్, చిరుమర్తి, గండ్రవాని గూడెం,గుర్రప్పగూడెం,ఇస్కబావి గూడెం, కాల్వలపాలెం,కుక్కడం, పాములపహాడ్, పోరెడ్డిగూడెం,సీత్యాతండ,తోపుచర్ల, గ్రామపంచాయతీలకు చెందిన వార్డు సభ్యులకు జనరల్ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఎంఆర్ సి బిల్డింగ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 28 గ్రామపంచా యతీ లలోనూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్ల కు ఉదయం 9.గం.ల నుండి,సాయంత్రము 5.గం.ల వరకు, టిఓటి లతో ఓరియంటేషన్ శిక్షణ ఇవ్వటంజరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్నిమండలపరిధిలోనివార్డుసభ్యులందరు పాల్గొని గ్రామ పంచాయతీ చట్టాలను తెలుసుని, పూర్తి అవగాహన చేసుకొని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలనిఅయనకోరారు.ఈకార్యక్రమంలో ట్రెనింగ్ ఆఫ్ ట్రెనర్స్ యస్.వినయ్ కుమార్, వి.శివ, పి దుర్గయ్య, జి. సతీష్, లు శిక్షణ ఇవ్వగా మండల ట్రెనర్ లింగారెడ్డి ,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో గుండు మారెమ్మ అకాల మృతి చెందడం పట్ల సోమవారం కోక బి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేస్తూ ఆ కుటుంబానికి రూ 5000 ల ఆర్థిక సహాయంను అందచేశారు.ఈ కార్యక్రమంలో కోక బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం, గ్రామస్తులు పసునూరి యాదయ్య, ఆకుల అంజయ్య, పంగ వెంకన్న, ఆకుల రాములు, ఆకుల లింగస్వామి, పంజాల మహేందర్ పాల్గొన్నారు.

## పేట మున్సిపల్ చైర్మన్ గా మొరిశెట్టి నివేదిత, లక్ష్మాధి

### వైస్ చైర్మన్‌గా మహమ్మద్ షఫీ ఉల్లా



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** పేట మున్సిపల్ చైర్మన్ గా మొరిశెట్టి నివేదిత, లక్ష్మాధి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం మీటింగ్ హాల్లో ఎన్నిక అధికారి సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవ రావు, సహాయక ఎన్నిక అధికారి సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అనంతరం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ గా మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సూర్యాపేట ఆర్యవైశ్య ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. ముస్లిం, మైనార్టీ ప్రజలు మహమ్మద్ షఫీ ఉల్లా ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో హర్షం వ్యక్తం చేశారు.అనంతరం వారిని పూలమాలలతో, శాలువలతో సత్కరించారు.

# చైర్‌పర్సన్‌గా బీజన బాలమణి భాస్కర్

## వైస్ చైర్‌పర్సన్‌గా అంగడి ఆంజనేయులు ఎన్నిక ఆలేరు మున్సిపాలిటీలో ఘనంగా నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం



**ఆలేరు,మేజర్ న్యూస్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నాడు ప్రజాస్వామ్య పర్వదినాన్ని తలపించే విధంగా నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఎన్నికల అధికారి ఆర్డీవో కృష్ణారెడ్డి సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.మొదటగా రెండో వార్డు కౌన్సిలర్ వాన రాశి మరియమ్మ, ఆరో వార్డు కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు,ఏడో వార్డు కౌన్సిలర్ బీజన బాలమణి,9వ వార్డు కౌన్సిలర్ పస్తం ఆంజనేయులు,10వ వార్డు కౌన్సిలర్ మల్లెల సరిత,11వ వార్డు కౌన్సిలర్ జూకంటి సంపత్,12వ వార్డు కౌన్సిలర్ జట్ట నీరజలు ఒక్కొక్కరుగా ప్రమాణ స్వీకారం చేసి అధికారికంగా తమ పదవీ బాధ్యతలను స్వీకరించారు.మున్సిపల్ ప్రత్యేక ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం సజావుగా జరిగింది.ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,మేనేజర్ జగన్మోహన్,సహాయ అధికారి దూడల వెంకటేష్ ఇతర మున్సిపల్ సిబ్బంది హాజరై నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు.అనంతరం చైంపర్సన్ మరియు వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించబడింది.మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బీజన బాలమణి భాస్కర్,వైస్ చైర్‌పర్సన్‌గా అంగడి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు.ఎన్నికల ప్రకటన అనంతరం సభలో హర్షధ్వానాలు మార్మోగాయి.పార్టీ శ్రేణులు,అభిమానులు పూలమాలలతో అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ మాట్లాడుతూ పట్టణాభివృద్ధి,పారదర్శక పాలన ,ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం తమ ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు.వైస్ చైర్ పర్సన్ అంగడి ఆంజనేయులు మాట్లాడుతూ పట్టణ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేస్తామని తెలిపారు.మొత్తంగా ఆలేరు మున్సిపాలిటీలో కొత్త నాయకత్వంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు ప్రజల్లో ఆశాభావం వ్యక్తమవుతోంది.

## నేరేడుచర్లలో కొలువుదీరిన కొత్త పాలక వర్గం



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:**నేరేడుచర్ల మున్సిపల్ లో సోమవారం కొత్త పాలక వర్గం కొలువుదిరింది. మున్సిపల్ చెర్ పర్సన్ గా 15వ వార్డు నుంచి గెలిచిన కొణతం వెంకట్ రెడ్డి, వైస్ చెర్మెన్ గా 6వ వార్డు నుంచి గెలుపొందిన నూకల సందీప్ కుమార్ రెడ్డిలతోపాటు మరో 13మంది కౌన్సిలర్లు తమను నమ్ము కొని ఓటువేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సుపరిపాలన అందియనున్నట్లు శాసనంపై ప్రమాణం చేస్తూ పదవి బాధ్యతలు స్వీకరించారు.

## గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం



**మునుగోడు,మేజర్ న్యూస్:**గ్రామాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని మండల ప్రత్యేకాధికారి,జిల్లా పంచాయతీ అధికారి కె.శంకర్ నాయక్ అన్నారు. సోమవారం పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంమునుగోడు రైతు వేదికలో వార్డు సభ్యులకు ఏర్పాటు చేసిన 5 రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి అవసరమని సూచించారు. గ్రామ స్థాయిలో సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించే విధంగా పని చేయాలని కోరారు.అనంతరం మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి మధు, సూపరింటెండెంట్ మేకల విజయ భాస్కర్, టీఓటీ లు, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ మణిదీప్ హాజరై వార్డు సభ్యులకు పంచాయతీ పరిపాలన, అభివృద్ధి పనుల అమలు విధానం, నిధుల వినియోగం, గ్రామ సభల నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వార్డు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అధికారులు వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, గ్రామాభివృద్ధిలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## నేరేడుచర్ల బిఆర్ఎస్ కౌన్సిలర్లు విజయోత్సవం ర్యాలీ



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు బిఆర్ఎస్ విజయం సాధించిన కౌన్సిలర్లు 3 వార్డు కౌన్సిలర్ ,దొండపాటి అప్పిరెడ్డి 1 వార్డ్ కౌన్సిలర్ గుగులోత్ రవి నాయక్10వార్డ్కౌన్సిలర్,ఇంజమూరి వెంకటమ్మ7 వార్డు కౌన్సిలర్ వాసా జ్యోతి11 వార్డ్ కౌన్సిలర్ మొహమ్మద్ షాహిన్14 వ వార్డు కౌన్సిలర్ ఆరూరి విజయలక్ష్మి జనసేన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు,నాగేండ్ల శ్రీధర్, పాల్వాయి కృష్ణమూర్తి జయబాబు, రాపోల్ నవీన్, మార్కండేయ, ఇంజమూరి రాజేష్ ,నాగరాజు గురవయ్య, పిచ్చిరెడ్డి, ఇంజమూరి రాములు, సుందరయ్య చిట్యాల శీను నాగార్జున పి రాజేష్ కంపసాటి అంజయ్య, మలిగిరెడ్డి రాంరెడ్డి జానీ ,శ్రీనివాస్ ,జిలకర వీరస్వామి ,బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహా పూర్ణాహుతి



**వలిగొండ, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు సోమవారం మహా పూర్ణాహుతి లో భాగంగా గణపతి హోమం లక్ష్మీ గణపతి హోమం రుద్ర హోమం నవగ్రహ హోమం తోపాటు మంగళకరమైన పూర్ణాహుతిని కూడా ముగించుకొని అనంతరం నీరాజ మంత్ర పుష్పములు ఇచ్చి ఈ కార్యక్రమాన్ని ముగిస్తున్నామని అర్చకులు తెలియజేశారు ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా స్వామివారి కి కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీ రామలింగేశ్వర స్వామి చానా మహిమగల దేవుడని కోరిన కోరికలు తీర్చే స్వామి శ్రీ రామలింగేశ్వర స్వామి అని అన్నారు ఈ కార్యక్రమంలో సోలిపురం శ్రీకాంత్ రెడ్డి రిష్మిత బొల్లంపల్లి ఇంద్రసేనారెడ్డి శశిరేఖ ఏసిపి పగడాల అశోక్ వర్ష గ్రామ సర్పంచ్ దుబ్బ దానయ్య ఉప సర్పంచ్ పెద్దబోయిన చంద్రకళ శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అంతేనా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ పొద్దుటూరి లక్ష్మీ నరసయ్య నిర్మలాదేవి పి శంకరయ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తీదేడు గ్రామ అభివృద్ధికి సహకరించాలి



**చింతపల్లి, మేజర్ న్యూస్:** తీదేడు గ్రామ సభలో సూచించిన సమస్యలనే ఆధారంగా చేసుకొని పరిష్కార దిశగా మన గ్రామ ప్రయాణం కొనసాగు తుందని గ్రామ సర్పంచ్ ఉలుపాల .స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.తీదేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఉలుపాల. స్వప్న శేఖర్ రెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పారిశుద్ధ్య నిర్వహణ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండేలా రోడ్ల సంక్షేమం అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నయని ఆమె పెర్కోన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తా మని ఆమె అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామ అభివృద్ధి అని ఆమె అన్నారు.గ్రామ ప్రజల భాగస్వామ్యమే మన గ్రామ బలము మన అభివృద్ధికి పునాది అన్నారు.గ్రామ అభివృద్ధి కోసం సహకరిస్తున్నప్రతి ఒక్క గ్రామవాసికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబో యిన .వెంకటయ్య యాదవ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి కార్యదర్శి అశోక్,వార్డు సభ్యులు బొడ్డు .పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి .కళమ్మ ముత్తయ్య,రెడ్డి పద్మ పరమేష్,సందె .లక్ష్మయ్య,మర్ల. యాదగిరి,శివర్ల .పర్వతాలు యాదవ్,గ్రామ వైద్యాధికారి,అంగన్వాడి టీచర్లు,ఏ.యన్.యం,ఆశావర్కర్లు, విద్యుత్ సంబంధిత అధికారులు, గోపాల మిత్ర, ఉపాధి హామీ పీల్డ్ అసిస్టెంట్,వెలుగు,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు,గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## శివాలయంలో స్వామివారికి అభిషేక పూజలు



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పర్వదిన సందర్భముగా స్థానిక శ్రీపార్వతీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానములో సోమవారం ఉదయం 5-00గంటల నుండి అభిషేకాలు ప్రారంభమయ్యాయి.ఆలయ అభివృద్ధి కమిటీ, కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి పర్యవేక్షణలోభక్తులకు ఎటువంటి అసౌకర్యము కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం నుండి స్వామివారికి భక్తులు అభిషేకాలు రాత్రి 11-00 గంటలకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకము 12-00 గంటలకు లింగోద్భవ కాలములోవిశేష అభిషేకాలు జరిగినాయి.రాత్రి ఒంటి గంటకు శ్రీ స్వామివారి శాంతి కళ్యాణ మహోత్సవము వైభవంగా జరిగింది. స్వామివారి కళ్యాణోత్సవంలో 6 మంది జంటలు పీటలపై కూర్చొని కళ్యాణం జరిపించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గజ్జి ప్రభాకర్, కీతా మల్లికార్జున్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి,చిన్నం సురేశ్,పొనుగు బాటి అశోక్, క్రాంతి రెడ్డి,కోటా సూర్యప్రకాశ్ రావు, నర్సింహా మూర్తి,వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉచిత చికిత్సా శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:**ఉచిత పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ ఏడి మోతిలాల్ కోరారు. సోమవారం మండలంలోని పనకబండ గ్రామంలో ఉచిత పశువుల గర్భకోశ చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఏలాంటి గర్భకోశ సమస్యలు ఉన్న శిబిరంనకు తీసుకువచ్చి చికిత్స చేయిం చాలని సూచించారు. పశువైద్యాధికారి అనిల్ రెడ్డి నట్టల నివారణ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ లోతుకుంట రేణుక అనిల్, జెవివో నాగరాజు, గోపాలమిత్ర సూపర్ వైజర్ శ్రీను, బి.సాయి, గౌసియా,అనిల్ గోపాల మిత్రలు సత్యనారాయణ. ఎం సతీష్. బి మల్లేష్, డి శ్రీనుపాల్గొన్నారు.

# మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్‌గా చిలుకూరి సుధా బాలు

## వైస్ చైర్మన్ గా గుడిపాటి శిరీష నవీన్ ఏకగ్రీవ ఎన్నిక




**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** మిర్యాలగూడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా 31 వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన చిలుకూరి సుధా బాలు ను,వైస్ చైర్ పర్సన్‌గా 41 వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన గుడిపాటి శిరీష నవీన్ లను నూతనం గా ఎన్నికైన కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మిర్యాలగూడమున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పరోక్ష పద్ధతి లో జరిగిన చైర్పర్సన్ వైస్ చైర్ పర్సన్ ఎన్నికను ఎక్స్ అఫీషియో మెంబర్ గా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలెంపటి నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు చైర్పర్సన్, వైస్ చైర్ పర్సన్ ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకు ముందు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం అనంతరం కొంత సమయం విరామ ఇచ్చి అనంతరం చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ ల ఎన్నికను ప్రారంభించారు. ఎన్నికకు ముందు చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ ఎన్నిక కోసం కోరం సభ్యుల కౌంటింగ్ ను చేపట్టారు. ప్రమాణ స్వీకారం అనంతరం వెళ్లిపోయిన బి ఆర్ఎస్ బిజెపి పార్టీ కౌన్సిలర్లు వెళ్లిపోగా మిగిలిన వారిని లెక్క పెట్టగా 31 మంది ఉన్నారు. కోరంకు 50 శాతం కంటే ఎక్కువగా ఉన్నందున పరోక్ష పద్ధతిలో ఎన్నికను చేతులెత్తే పద్ధతిలో ప్రారంభిం చారు. చైర్ పర్సన్ కు కేవలం చిలుకూరి సుధా నామినేషన్ మాత్రమే ఉండ దంతో ఆమెను వార్డు కౌన్సిలర్లు సోమగాని చంద్రకళ ప్రతిపాదించగా ఆమె ఎన్నిక ను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. వైస్ చైర్‌పర్సన్ గా గుడిపాటి శిరీష నామి నేషన్‌మాత్రమే రావడంతో ఆమెను తిరుమలగిరి గీత ప్రతిపాదించగా కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిర్యాలగూడలో 31 వార్డులు గెలుచుకున్న కాంగ్రెస్ వార్డు సభ్యులలో 29వ వార్డు సభ్యుడు షేక్ జావీద్ అందుబాటులో లేకపోవడం వల్ల అతని ప్రమాణ స్వీకారోత్సవాన్ని వాయిదా వేశారు.

**నెగ్గిన బిసి వాదం..దక్కిన ఛైర్ పర్సన్ పదవి..**

మిర్యాలగూడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ జనరల్ మహిళ కావడంతో మొదటి నుంచి నూకల కవిత వేణుగోపాల రెడ్డి,గుడిపాటి శిరీష నవీన్‌ల పేర్లు ప్రముఖం గా వినబడి వీరిద్దరి మధ్య పోటీ ఉండగా అనుహ్యంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన చిలుకూరి సుధా బాలు తమ సామాజిక వర్గానికి ఛైర్ పర్సన్ పదవి ఇచ్చి సమూచిత స్థానం కల్పించాలని తన సామాజిక వర్గం నాయకుల తో కలిసి మిర్యాలగూడ పట్టణంలో భారీర్యాలీ తీసి బీసీ వాదాన్ని బలంగా ప్రజ లలోకి తీసుకెళ్లారు. బీసీ సామాజిక వర్గానికి చైర్పర్సన్ పదవి ఇవ్వకపోతే తామందరం వెళ్ళిపోతామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి తెగేసి చెప్పడంతో చేసేది ఏమీ లేక బీసీ సామాజిక వర్గానికి చెందిన చిలుకూరి సుధా బాలు కు చైర్పర్సన్ గా ఎంపిక చేసిఏకగ్రీవంగాఎన్నుకున్నారు.మొదటినుంచిబీసీవాదముతో మున్సిపల్ చైర్ పర్సన్ కోసం కష్టపడిన బిసి సామాజిక వర్గం ఎట్టకేలకు తన పంతాన్ని నెగ్గించుకోవడంతో మిర్యాలగూడపట్టణంలో సంబరాలు చేసుకున్నారు. మిర్యాల గూడ మున్సిపల్ చైర్ పర్సన్ గా చిలుకూరి సుధా బాలు,వైస్ చైర్మన్ గా గుడిపాటి శిరీష నవీన్ లు ఏకగ్రీవ కావడంతో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపటి, మున్సిపాల్ కమిషనర్ శ్రీనివాస్, నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్,తదితరులు శాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్చం అందించి శు భాకాంక్షలు తెలియజేశారు.

# చిట్యాల మున్సిపాలిటీ తొలి మహిళా చైర్ పర్సన్‌గా పందిరి గీత ప్రమాణ స్వీకారం

## చిట్యాల పట్టణ అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే వేముల



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మున్సిపాలిటీ తొలి మహిళా ఛైర్ పర్సన్ గా పందిరి గీత రమేష్, వైస్ ఛైర్ పర్సన్ గా గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు ఎన్నిక య్యారు. ముందుగా ఉదయం గం. 11:00 లకు 12 వార్డుల సభ్యులు నేను అనగా.. అంటూ ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపాలిటీ లోని 1 నుండి 12 వార్డులకు వరుసగా..నాగిళ్ల సుధాకర్, గాలి యాదమ్మ, కోనేటి ఎల్లయ్య, గుండె బోయిన శ్రీలక్ష్మి, జెర్రిపోతుల సత్యనారాయణ, కుక్కల లత, కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, నిమ్మనుకోటి శ్రీనివాస్, మునగాల సందీప, పందిరి గీత లు ప్రమాణ స్వీకారం చేశారు. మ. 12:30కి ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్ ఎన్నిక ను అధికారులు పూర్తి చేశారు. పట్టణ అభివృద్ధికి కృషి చేస్తాం: శాసనమండలి చైర్మన్ గుత్తా ,ఎమ్మెల్యే వేములశాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం లు విజయోత్సవ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు.చిట్యాల లో కూడా పార్టీని ఆదరించి, అభ్యర్థులను ఆశీర్వదించి అత్యధిక స్థానాల్లో గెలిపించారని, పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. స్థానిక కూడలిలో సోమవారం జరిగిన విజయోత్సవ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికలవరకు మాత్రమే రాజకీయాలు ఇకపై అభివృద్ధిపైనే దృష్టి పెడతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం చైర్మన్ కాల్వ సుజాత, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల దేవదాసు,జడల చిన్నమల్లయ్య, మారగొని ఆంజనేయులు, పాటి మాధవ రెడ్డి, వనమా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎర్నేని కుసుమా బాబు

## వైస్ చైర్ పర్సన్ గా దేవరపల్లి మల్లీశ్వర్ రెడ్డి
## ప్రమాణ స్వీకారం చేయించిన ఆర్డీవో సూర్యనారాయణ
## హైదరాబాదు నుండి నేరుగా మున్సిపల్ కార్యాలయానికి ఎమ్మెల్యేతో కలిసి వచ్చిన కౌన్సిలర్లు




**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ గా దేవరపల్లి మల్లీశ్వర్ రెడ్డి లు ఎన్నికయ్యారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం అనంతరం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. వారి చేత ఆర్డిఓ సూర్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు చైర్ పర్సన్ గా ఎర్నేని కుసుమ బాబును 14 వ వార్డు కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు ప్రతిపాదించగా, 16 వ వార్డు కౌన్సిలర్ యజాసుద్దీన్ బలపరిచారు. వైస్ చైర్మన్ గా మల్లీశ్వరి రెడ్డిని 19 వ వార్డు కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి ప్రతిపాదించగా, 27వ వార్డ్ కౌన్సిలర్ షాబుద్దీన్ బల పరిచారు. ప్రమాణ స్వీకారం తతంగం మొత్తం ఐదు నిమిషాల్లోనే పూర్తయింది. చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ ల ప్రమాణ స్వీకారం పూర్తి కాగానే వారిని మరియు కౌన్సిలర్లను కార్యక్రమానికి ఎక్స్అఫీషియో సభ్యురాలుగా హాజరైన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అభినందించారు. 11 గంటలకు ప్రారంభమైన ప్రమాణస్వీకారం ముందుగా అక్షర క్రమంలో సీనియర్ సభ్యుడు ఎస్కే షఫీ ప్రమాణ స్వీకారం చేయగా తదుపరి ఎర్నేని కుసుమ బాబు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ కౌన్సిలర్లు బయటికి రాగానే వారి వారి అభిమానులు పూలమాలతో అభినందించారు. కాగా గత మూడు రోజులుగా హైదరాబాదులో ఉన్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు అందరూ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో మున్సిపల్ కార్యా లయానికి చేరుకున్నారు. పట్టణ సీఐ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టిస్తే బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల ఆర్ వో గా ఉన్న మున్సిపల్ కమిషనర్ రమాదేవి మాట్లాడుతూ పాలకవర్గాన్ని మొత్తాన్ని ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అభినందన కార్యక్రమం పెట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి తో పాటు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ మున్సిపల్ చైర్ పర్సన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్

## వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ రావు




**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:**సోమవారం హుజూర్ నగర్ మున్సి పాలిటీ కౌన్సిల్ హాల్ లో ప్రభుత్వ మున్సిపల్ నిబంధనల ప్రకారం మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని ఎల్ఈడి తెరపై వీక్షించిన అనం తరం మున్సిపల్ చైర్ పర్సన్ గా దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ గా తన్నీరు మల్లికార్జున్ రావు లు ఏకగ్రీవంగా ఎన్నిక అయినా శుభ సందర్భంగా హుజూర్‌నగర్ మున్సిపాలిటీ లో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు, ఉస్మానియా మస్జిద్ కమిటీ వక్ఫ్ మాజీ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ ఆధ్వర్యంలో పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు అలాగే మున్సిపాలిటీ పరిధిలోని 5 వ వార్డు కౌన్సిలర్ యరగాని సుష్మ మురళి నీ కూడా శాలువా తో ఘనంగా సన్మానించి అభినందించారు.19 వార్డులలోని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను 10వ వార్డు సిపిఐ 6వ వార్డు సిపిఎం పార్టీ తరపున విజయం సాధించిన కౌన్సిలర్లను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించి శాలువాలతో పూలమాలలతో అభినందించి శుభాకాంక్షలు తెలిపి నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా మజీద్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ బిక్కన్, షేక్ రజాక్ బాబా, షేక్ మంజూర్ అహ్మద్ షేక్ జానీ మియా ఎండి అజ్మతుల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మాజీ ప్రజా ప్రతినిధులు సిపిఎం సిపిఐ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్స్ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం 29వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు ను భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ గా కౌన్సిలర్స్ భువనగిరి పట్టణ ప్రజల ఇష్ట పూర్తిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అదేవిధంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు నూతన వైస్ చైర్మన్ గా ఎన్నికైన పోతంశెట్టి మంజులతో ప్రమాణ స్వీకారం చేయించారు అదేవిధంగా 33 మంది వార్డ్ కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పాలకవర్గం భువ నగిరి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని తెలిపారు నూతన వైస్ చైర్మన్ మాట్లాడుతూ నన్ను వైస్ చైర్మన్ గా ఎన్నుకున్న స్థానిక ఎమ్మెల్యేకు కౌన్సిలర్లకు భువ నగిరి పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు భువనగిరి శాసనసభ్యుల సహకారంతో భువనగిరి పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ జిల్లా నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఛైర్మన్ గా రఘునందన్ రెడ్డి

## వైస్ ఛైర్మన్ గా ఎంగోజు గోవిందమ్మ

## -మున్సిపాలిటీ పై ఎగిరిన గులాబీ జెండా

## - కాంగ్రెస్ కౌన్సిలర్లు గైర్హాజరు



**తిరుమలగిరి, మేజర్ న్యూస్ :** తిరుమలగిరి మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగిరింది. తుంగతుర్తి నియోజకవర్గం లో అధికారం కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పటికీ తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ 10 వార్డులను గెలిచి తిరుమలగిరి మున్సిపాలిటీ ని బిఆర్ ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయం లో డిపివో యాదగిరి, మున్సిపల్ కమిషనర్ రాం చందర్ రావు, తహసీల్దార్ హరిప్రసాద్‌లు గెలిచిన వార్డు కౌన్సిలర్‌లకు ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఉదయం సుమారు 11 గంటలకు కేవలం బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు 9 మంది 1వ వార్డు కౌన్సిలర్ పనికెర లక్ష్మి, 2వార్డు కౌన్సిలర్ జక్కుల రమేష్, 3వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల సోమలక్ష్మి, 10వ వార్డు కౌన్సిలర్ భూక్యా యాకుబ్ నాయక్, 11వ వార్డు కౌన్సిలర్ ఎంగోజు గోవిందమ్మ, 12వ వార్డు కౌన్సిలర్ కందుకూరి గీత, 13వ వార్డు కౌన్సిలర్ సంకెపల్లి జ్యోతి, 14వ వార్డు కౌన్సిలర్ సంకెపల్లి రఘునందన్ రెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ పత్తెపురం త్రిషుల్ లు హాజరై ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లు గైహాజరు అయ్యారు. అనంతరం 12.30 ని. లకు నూతన ఛైర్మన్ గా సంకెపల్లి రఘునందన్ రెడ్డిని 10వవార్డు కౌన్సిలర్ భూక్యా యాకుబ్ నాయక్ ప్రతిపాదించగా, 15వ వార్డు కౌన్సిలర్ పత్తేపురం త్రిషుల్ బలపరిచారు. హాజరైన కౌన్సిలర్ లు ఏకగ్రీవంగా ఆమోదించడంతో 14వ వార్డు కౌన్సిలర్ సంకెపల్లి రఘునందన్ రెడ్డి తిరుమలగిరి మున్సిపల్ నూతన ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన వైస్ ఛైర్మన్ గా 11వ వార్డు కౌన్సిలర్ ఎంగోజు గోవిందమ్మ ను 3వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల సోమలక్ష్మి ప్రతిపాదించగా, 13వ వార్డు కౌన్సిలర్ సంకెపల్లి జ్యోతి రెడ్డి బలపరిచారు. హాజరైన కౌన్సిలర్ లు ఏకగ్రీవంగా ఆమోదించడంతో 11వ వార్డు కౌన్సిలర్ ఎంగోజు గోవిందమ్మ తిరుమలగిరి మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధికారులు ఛైర్మన్ రఘునందన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ గోవిందమ్మ లను ప్రమాణ స్వీకారం చేయించి, శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పండితులు ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లను వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మున్సిపల్ ఛైర్మన్ సంకెపల్లి రఘునందన్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ నాకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు, నన్ను ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అధికారం అహంతో అణిచివేయాలని చుసిన వారికీ తిరుమలగిరి మున్సిపాలిటీ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. నాకు అవకాశం కల్పించి సహకరించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మున్సిపాలిటీ ప్రజ లకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కి తోడ్పాడుతానని, ప్రభుత్వం తో కొట్లాడి నిధులు తెచ్చి మున్సిపాలిటీ ని అభివృద్ధి చేస్తానని అన్నారు. బి ఆర్ ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం అని అన్నారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాస్టర్ ట్రైనర్ అశోక్ రెడ్డి,నాగారం, తుంగతుర్తి సిఐ లు, ఎస్సై లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం స్నేహభావం పెంపొందుతుంది




**బీబీనగర్,మేజర్ న్యూస్:** క్రీడలతో మానసికఉల్లాసం,శరీరక ధృఢత్వంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్,సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్ అన్నారు.మండలంలోని రాఘవాపురం గ్రామంలో రాఘవపురం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన మొదటి విజేతకు దాత పొట్టోల శ్యామ్ గౌడ్ 30వేల రూపాయలు, రెండవ విజేతకు దాత సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్ 20 వేల రూపాయల నగదు బహుమతిని,ఉప సర్పంచ్ సిలివేరి కవిత మహేష్ షీల్డ్ లను ఆదివారం క్రీడాకారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రతీఒక్కరు క్రీడల్లో పాల్గొనాలన్నారు. తద్వారా శారీరకంగా దృఢంగా ఉండటానికి దోహదపడుతుందన్నారుప్రభుత్వం క్రీడలను ప్రోత్సాహం అందిస్తుందని ఇటీవలే సీఎంకప్ పోటీలు నిర్వహించిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**చింతపల్లి మేజర్ న్యూస్:** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సభ్యులను చేసుకోవాలని గోడకొండ్ల సర్పంచ్ కాశగోని. వెంకటయ్య, మాజీ సర్పంచ్ కొండూరు .శ్రీదేవి శ్రీనివాస్ అన్నారు. ఈరోజు గ్రామంలోని 11వ వార్డులో హైదరాబాద్ సంతోష్ నగర్కు చెందిన ఎఫ్ఎస్ ఎండో క్రైన్ అండ్ డయాబెటిక్ సెంటర్ వారి ఆధ్వర్యంలో అన్ని రకాల పండ్లకు అంటే దంతాలకు అధునాతన చికిత్సతో ట్రీట్మెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అన్ని రకాల శస్త్ర చికిత్స విధానాలు సరసమైన ధరలకు నాణ్యమైన చికిత్స నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా పళ్ళ సెట్లు, పళ్ళు తీయడం, స్మైల్ డిజైన్లు , దంతా పరీక్ష, దంతాల ఎక్స్రేలు ,దంత సర్జన్లు, నోటి క్యాన్సర్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అన్ని చికిత్సలపై 50% తగ్గింపు చేస్తున్నట్లు బట్టి తెలిపారు. అదేవిధంగా నోరు తెరవడానికి లేజర్ చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులని సర్పంచ్ని గ్రామ పెద్దల్ని గ్రామస్తులు 11వ వార్డు సభ్యులనీ సన్మానించారు. డాక్టర్ .మొహ మ్మద్. హరూణ్ మాలిక్, డాక్టర్ .నటాషా తివారి, డాక్టర్ అబ్దుల్లా , క్యాంప్ ఇన్చార్జ్ నజీర్ ,11వ వార్డు నెంబర్ కనకాచారి, పోలేపల్లి .నరేష్ ,సద్దాం, ఆరిఫ్, మోసిన్, గోవిందరాజు, కానుకుర్తి శ్రీనివాస్, ఖుర్షీద్, షరీఫ్, మైనార్టీ సోదరులు , గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## బిషప్ సిహెచ్ జయరాజుకు ఘన నివాళులు



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్, చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ సూర్యాపేట వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజ్ సోమవారం నార్కెట్ పల్లి మండల కేంద్రంలో సిఎఫ్‌జి చర్చ్ వ్యవస్థాపకులు సీనియర్ పాస్టర్ బిషప్ సిహెచ్ జయరాజ్ కు(62) ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి మరణం పాస్టర్ లోకానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ పాస్టర్ చింత మనిషే, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ క్రైస్తవ నాయకులు పోకల అశోక్, సీనియర్ నాయకులు మర్రి రాజు, నకిరేకల్ నియోజకవర్గ పెలోషిప్ పాస్టర్స్ అధ్యక్షులు రెవ. వేముల హనోక్, బిషప్ వై. సమర్పణ కుమార్ జాన్సీ రాణి ,తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు బాకీ పరంజ్యోతి,చింత సుధాకర్,పాస్టర్ రావుల అబ్రామ్, పాస్టర్ ఏసురత్నం,పాస్టర్ జిల్లా సంసన్ పాస్టర్ జీవప్రకాష్ బల్లెం, పాస్టర్ నామ మోజెష్, కత్తుల యెహోవా దాసు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల అభివృద్ధే లక్ష్యం



**మునుగోడు,మేజర్ న్యూస్:**స్వయం సహాయక సంఘాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని కొంపల్లి సర్పంచ్ జీడీమడ్ల నిర్మల దశరథ, ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి లు అన్నారు.సోమవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో రూ.10 లక్షల రూపాయల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో మంజూరైన నూతన సంఘబంధం భవనానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ మహిళా సంఘాలకు సమావేశాలు నిర్వహించడానికి, శిక్షణా కార్యక్రమాలు చేపట్టడానికి, స్వయం ఉపాధి కార్యక్రమాలను ప్రోత్సహించడానికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రతి మహిళ సంఘం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి జాల మల్లీశ్వరి , గ్రామ కార్యదర్శి ఉప్పునూతల స్వామి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సంఘభంధం అధ్యక్షురాళ్లు, విఓఏ లు, మహిళలు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణం



**వలిగొండ, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివారి ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు అదేవిధంగా కీర్తిశేషులు పైళ్ళ గోపి రెడ్డి ద్వితీయ కుమారుడు భాస్కర్ రెడ్డి స్వామివారికి అరకిలో వెండి తొడుగు స్వామివారికి అలంకరించి రుద్రాభిషేకం చేయించారు అనంతరం జక్క సుధాకర్ రెడ్డి హోమం గణపతి పూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం రాత్రి గ్రామ సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి శివపార్వతుల కళ్యాణంకు కావలసిన సామాగ్రి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణం జర్పించారు భక్తులు గ్రామ పెద్దలు కళ్యాణాన్ని కనులారా తిలకించారు సోమవారం ఎడమ రామ్ రెడ్డి బ్రదర్స్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం భక్తులకుఅన్నదాన కార్య్ర కమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చందుపట్ల వెంకటేశ్వరరావు డైరెక్టర్లు దొడ్డ బిక్షపతి రవీందర్ రెడ్డి నిమ్మారెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి డేగల పాండు వడ్డెబోయిన వెంకటేశం ఉప్పల్ వాస్తవ్యులు బొమ్మక్ చిరంజీవి ఉప సర్పంచ్ విరపాక సుధాకర్ భక్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఆరు మున్సిపాలిటీ ఎన్నికలు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**మున్సిపాలిటీ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసిన సంద ం గా ఎన్నికల అధికారులకు, సిబ్బందదికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ఎన్నికల అధి కారి, కలెక్టర్ హనుమంత రావు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వ హణలో మీరు చూపిన క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావం ప్రశంసనీ యం. ప్రజా స్వామ్య విలువలను కాపాడుతూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడంలో మీ సేవలు అమూల్యమైనవి. భవిష్యత్తులో కూడా ఇలాంటి బాధ్యతలను విజ యవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షిస్తున్నాం మరోసారి అధికారులకు సిబ్బందికి శుభాకాంక్షలు. తెలిపారు.

# కాంగ్రెస్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరించారు



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** రెండేళ్ల కాంగ్రెస్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరించారు అని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం మున్సిపాలిటీ కార్యాలయంలో నూతన చైర్మన్, వైస్ చైర్మన్, నూతన కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సూర్యాపేట మున్సిపాలిటీలో 31 స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ తన కౌన్సిలర్లతో పాటు మరో ముగ్గురు స్వతంత్ర కౌన్సిలర్లను కలుపుకొని చైర్మన్ మోరిశెట్టి నివేదిత, లక్ష్మాధి, వైస్ చైర్మన్ గా మొహమ్మద్ షఫీ ఉల్లా ను ఎన్నుకున్నామని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీలో ప్రజలు కాంగ్రెస్ ను ఆదరించారని అభివృద్ధి సంక్షేమానికి పట్టంకట్టి సూర్యాపేట మున్సిపాలిటీ హస్త గతం చేశారని అన్నారు. గత 10 ఏండ్లు పాలించిన బి ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని అందుకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. గత ప్రభుత్వాల్లో జాతీయ రహదారిపై ఉన్న సూర్యాపేట జిల్లా కేంద్రం అని రంగాల్లో వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సూర్యాపేట మున్సిపాలిటీ అన్ని రంగాల్లో ఆదర్శంగా ఉంచి అభివృద్ధిలో నెంబర్ వన్ గా చేస్తామన్నారు. ప్రజాసేవ చేయాలనే ఆలోచన ఉన్న నాయకులందరికీ పార్టీ టికెట్లు కేటాయించిందని, అదే తమ అభ్యర్థుల విజయానికి కారణమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లంతా నిబంధనలతో ప్రజాసేవ కోసం ముందుకు వచ్చారని వారంతా ప్రజల మధ్యలో ఉంటూ ఎప్పుడు ఎలాంటి సమస్య వచ్చిన అండగా ఉంటారని అన్నారు. సూర్యాపేట నూతన మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మోరిశెట్టి నివేదిత, లక్ష్మాధి ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తారని ఆకాంక్షించారు. ఈ విజయం మాజీమంత్రి దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి అంకితమని అన్నారు. అనంతరం పట్టణంలో భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు, అభిమానుల ఆధ్వర్యంలో, మున్సిపల్ పాలకవర్గంతో కలిసి భారీ విజయ ర్యాలీని నిర్వహించారు. ఈ ఎన్నికల్లో టికెట్ దక్కని నాయకులకు కోఆప్షన్, రాష్ట్రస్థాయిలో డైరెక్టర్ పదవు లను నియమించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా కుమ్మరి కుంట్ల వేణుగోపాల్ ను నియమిస్తున్నట్టు అధిష్టానం ఖరారు చేసిందని డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అంజద్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు.

# అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం



**కోదాడ, మేజర్ న్యూస్:**కోదాడ మండల, తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన భ్రమరాంబా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహా శివరాత్రి వేడుకలలో భాగంగా ఆదివారం రాత్రి పార్వతీ పరమేశ్వర కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి జరిగిన మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, జలాభిషేకాలు అనంతరం స్వామివారికి కన్యాదాతలు నూతన పట్టువస్త్రాలు సమర్పించారు. స్వామి వారినీ, అమ్మవారిని కళ్యాణ మూర్తులుగా ముస్తాబు చేశారు. ముందుగా అమ్మవారిని పల్లకిలో, స్వామివారిని నంది వాహనం పైన వేంచింపజేసి దివిటీ ఉత్సవం, ఎదుర్కోళ్ళు కన్నుల పండుగగా జరిపారు.గ్రామస్తులందరూ దేవాలయం దగ్గరికి తరలివచ్చారు. వేదపండితుల వేదమంత్రోచ్చారణతో గణపతి పూజా, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, కన్యాదానము, ప్రవర, జీలకర్ర బెల్లము, మాంగల్య ధారణ, తలంబ్రాలు వంటి వైదిక క్రతువులను జరిపారు.దేవాలయ అర్చకులు రెంటాల పుల్లేశ్వర శర్మ, వేదపండితులు కొంకపాక సుబ్రహ్మణ్య శాస్త్రి, పురుషోత్తమ శర్మ, మహంకాళి రాకేశ్ శర్మ, ముడుంబ విష్ణు, లక్ష్మణాచార్య మంత్రాలతో, వ్యాఖ్యానంతో కన్నుల పండువగా జరిపారు.స్వామివార్లకు నూతన పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను యాదా శ్రీనివాసరావు-మీనా, ఉపేందర్-సంగీత, గుండపనేని వెంకట సత్యనారాయణ రావు - సునీత, కుక్కడపు కోటేశ్వరరావు - కవిత, కుక్క డపు శ్రీనివాసరావు - రామలక్ష్మి, గంధం సైదులు - సత్యవతి దంపతులు అందజేశారు.కార్యక్రమంలో సర్పంచ్ లక్కి గురవమ్మ వెంకటయ్య, పైడిమర్రి మదన్ మోహనరావు, దేవాలయ కమిటీ సభ్యులు నందుల శాస్త్రి, వేంకటేశ్వర్లు, సత్యనారాయణ, వీరబాబు కోటేశ్వరరావు, మధు, కొండలు, నాగరాజు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ మున్సిపల్ చైర్మన్‌గా పున్న శైలజ

**వైస్ చైర్మన్‌గా జూవేరియా ఏకగ్రీవ ఎన్నిక**

**మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం**

**బాధ్యతాయుతమైన పాలనతో ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తాం: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**మున్సిపాలిటీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తాం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**దేవరకొండ, మేజర్ న్యూస్:**దేవరకొండ మున్సిపాలిటీ నూతన పాలకవర్గ ఎన్నిక ప్రక్రియ సోమవారం సందడిగా సాగింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం లో ఆర్డీవో రమణా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు మరియు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఈ ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్‌గా పున్న శైలజ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌గా జూవేరియా తబస్సుమ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారు నూతన చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లకు పుష్పగుచ్ఛాలు అందజేసి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

**బాధ్యతతో పనిచేస్తాం - ఎమ్మెల్యే బాలు నాయక్:**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని, అభిమానాన్ని వమ్ము కానివ్వకుండా మరింత బాధ్యతతో, కట్టుబాటుతో పనిచేస్తామని పేర్కొన్నారు. "ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దేవరకొండ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం. ప్రజాస్వామ్య ప్రక్రియను గౌరవిస్తూ, మున్సిపాలిటీ అభివృద్ధికి బలమైన నాయకత్వం ఏర్పడటం శుభపరిణామం" అని ఆయన హర్షం వ్యక్తం చేశారు.నూతన ప్రజాప్రతినిధుల సమిష్టి కృషితో దేవరకొండ పట్టణ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణంలోని మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన పాలకవర్గం అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి, మున్సిపల్ అధికారులు, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు మరియు వివిధ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



**కట్టంగూర్, మేజర్ న్యూస్:** ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది మెరుగైన వైద్యం అందించాలని కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ అన్నారు. సోమవారం ఆమె కట్టంగూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకుని రోగులతో మాట్లాడారు. ఔషధాల సరఫరా, సిబ్బంది హాజరు, శుభ్రత, వంటి అంశాలపై వైద్యాధికారి శ్వేత తో చర్చించారు. అవసరమైన మందులు.ఆంటీరాబిస..యాంటీవీనం.ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, రోగులకు ఎలాంటిఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఆసుపత్రిలో శుభ్రత పాటించడంతో పాటు తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. ప్రజలు ఆరోగ్య కేంద్ర సేవలను వినియోగించుకోవాలని, చిన్న అనారోగ్య సమస్యలకే పట్టణాలకు వెళ్లకుండా ఇక్కడే చికిత్స పొందాలని సూచించారు.

## మోత్కూర్ మున్సిపల్ చైర్మన్‌గా గడ్డం స్వప్న -వైస్ చైర్మన్‌గా పల్లెర్ల వెంకన్న



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన 6వ వార్డు కౌన్సిలర్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన 1వ వార్డు కౌన్సిలర్ వైశ్యుడు పల్లెర్ల వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల ప్రత్యేక అధికారి జి సురేష్ తెలిపారు. మున్సిపల్‌చైర్మన్ గా కౌన్సిలర్ గడ్డం స్వప్న ను 8వ వార్డు కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య ప్రతిపాదించగా, 7వ వార్డు కౌన్సిలర్ గనగాని శైలజ బలపరిచారు. వైస్ చైర్మన్ గా కౌన్సిలర్ పల్లెర్ల వెంకన్నను 11వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న ప్రతిపాదించగా, 9వ వార్డు కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ బలపరిచారు. బరిలో ఎవరు లేకపోవడంతో వీరిద్దరిని చైర్మన్, వైస్ చైర్మన్ గా ప్రకటించారు. ఎమ్మెల్యే మందుల సామేల్ విప్ జారీ చేశా రు. అనంతరం ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాలు అందచేశారు. ఎమ్మెల్యే మందుల సామేల్ ఎన్నిక కేంద్రానికి వచ్చి అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోత్కూర్ మున్సిపాలిటీని అభి వృద్ధిలో ముందు వరుసలో ఉంచనున్నట్లు తెలిపారు. మోత్కూర్ డ్రైనేజీ పెద్ద చెరువులో కలుస్తున్నందున త్వరలో అట్టి సమస్యను పరిష్కరించ నున్నట్లు తెలిపారు. మోత్కూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడనున్నట్లు నూతన చైర్మన్, వైస్ చైర్మన్ ఈ సందర్భంగా తెలిపారు. పల్లెర్ల వెంకన్న ఎన్నిక పట్ల స్థానిక ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, అభిమాను లు బాణాసంచా కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు.

## ఘనంగా శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికళ్యాణం



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మండలంలోని ముశిపట్ల గ్రామంలో గుట్టపైన ఉన్న శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేద మంత్రోచ్చారణ నడమ,శాస్త్రోతకంగా అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహిం చారు. ఆదివారంరాత్రి స్వామి వారి కళ్యాణమును, సోమవారం అగ్ని గుండాల కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవము లో పాల్గొనడంతో పాటు, అగ్ని గుండాలను తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.